జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# తల్లి వర్ధంతి సందర్భంగా నిమ్స్‌లో అన్నదానం

**హైదరాబాద్: (జర్నలిస్ట్ డైరీ) :** రిటైర్డ్ ఉపాధ్యాయురాలు శ్రీమతి కుసుమకుమారి గారి నాలుగో వర్ధంతి సందర్భంగా ఆమె, మనవళ్ళు కుమారులు, కుటుంబ సభ్యులు నిమ్స్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మనవాళ్లు సాయి సందీప్, పవన్ నిఖిల్ కుమారులు ఎన్ఎస్ విజయ నాయుడు, ఎన్ ఎస్ అజయ్ నాయుడు, మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో రోగులు, వారి సహాయకులు, ఆసుపత్రికి వచ్చిన పలువురు అవసరార్థులకు భోజనం అందించారు. తల్లి జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు స్వయంగా అన్నదానం చేస్తూ సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. కుసుమకుమారి గారు ఉపాధ్యాయురాలిగా అందించిన సేవలను, ఆమె చూపిన మానవతా విలువలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, కుసుమకుమారి గారి జ్ఞాపకాలను కేవలం వర్ధంతి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా ఆమెను స్మరించుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఆమె అందించిన సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం పలు కార్యక్రమాలు



నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు మన మధ్య ఉన్నప్పుడే వారికి ప్రేమ, గౌరవం, ఆదరణ అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత. అదే సమయంలో వారు మన మధ్య లేని తర్వాత కూడా వారి జ్ఞాపకాలను సత్కార్యాల ద్వారా నిలబెట్టడం మరింత గొప్ప విషయం. తల్లి వర్ధంతి సందర్భంగా పదిమందికి అన్నం పెట్టి, అవసరమైన వారికి అండగా నిలవడం



ద్వారా కుమారులు, మనవళ్లు, మరియు వారి కుటుంబ సభ్యులు సమాజానికి మంచి సందేశాన్ని అందించారు. నేటి సమాజంలో తల్లిదండ్రుల విలువను గుర్తించి, వారి పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించే కుటుంబాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. "మానవ సేవే మాధవ సేవ" అనే భావనకు నిదర్శనంగా ఈ అన్నదాన కార్యక్రమం నిలిచిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. కుసుమకుమారి గారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె సేవా స్ఫూర్తి భవిష్యత్ తరాలకు కూడా ఆదర్శంగా నిలవాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

# ప్రజా చైతన్య యాత్ర గోడ పత్రిక విడుదల చేసిన బుద్ధుల జంగయ్య

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 16 (జర్నలిస్ట్ డైరీ) :** జిల్లేడు చౌదరిగుడా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజా చైతన్య యాత్రకు సంబంధించిన గోడపత్రికను జిల్లెల్ల వెంకటేష్ సిపిఐ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో విడుదల చేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఏ ఒక్కరి కన్నా ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఆయన ప్రశ్నించారు ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు బిఎస్ఎన్ఎల్ రైల్వే ఓడరేవులు అన్నిటిని కూడా ప్రైవేట్ పరం చేస్తూ ఆదాని అంబానీలకు కట్టబెడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శమని దుయ్యబట్టారు చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్నట్టుగా రాముని పేరు చెప్పి రాజకీయాలు చేస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అయోధ్యలో రామ మందిర విరాళాలు పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని స్వామీజీలు ఆరోపిస్తుంటే సమాధానం చెప్పలేని పరిస్థితులో కేంద్ర ప్రభుత్వం ఉందంటే దానికి అర్థమేంటి కేంద్ర బిజెపి ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని అవగాహతమైతుందని ఆయన ఆరోపించారు



నీట్ పేపర్ లీకేజీ విషయంలో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశంలోని యువత పెద్ద ఎత్తున పోరాటం చేస్తే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన పరిస్థితి బీజేపీ పతనానికి నాంది అని అన్నారు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర వస్తువులను విపరీతంగా పెంచేసి పేదవారు ఏమి కొన్న దానిపై జిఎస్టి వేసి ముక్కు పిండి వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమం గురించి మాత్రం అంటి ముట్టనకు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు నిత్యవసర వస్తువుల ధరలు అన్నిటిని కూడా తగ్గించాలని పేదల ఆహార ధాన్యాలపై జిఎస్టి విధించొద్దని ఆయన డిమాండ్ చేశారు ఈనెల 17 నుంచి 21 వరకు రంగారెడ్డి జిల్లాలో ప్రజా చైతన్య యాత్ర ప్రజలను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్నామని ఈ ప్రజా చైతన్య యాత్ర 19వ తేదీన జిల్లేడ్ చౌదరిగుడా కొందుర్గు మండలంలో పర్యటిస్తుందని ఈ చైతన్య యాత్రకు కార్మికులు కర్షకులు ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన యావత్ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎం డి షబ్బీర్ మండల నాయకులు చోటు బై అన్వర్ పాపయ్య రామయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలకం: ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి

**-గాంధీభవన్‌లో ఘనంగా SIR అవగాహన సదస్సు**

**-హాజరైన రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్య నేతలు**

**జర్నలిస్ట్ డైరీ పరిగి ఆగస్టు 16:-** ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి పౌరుడి ఓటు హక్కు అత్యంత కీలకమని పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (SIR) డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో 'ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం' (Special Intensive Revision - SIR) పై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ తో కలిసి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ, మండల స్థాయి ఇన్‌చార్జిలకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు.

అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించే బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఓటరు జాబితాలోని తప్పులను గుర్తించి వెంటనే సరిదిద్దుకోవాలని, అర్హులైన యువత ఓటు






హక్కు నమోదు చేసుకునేలా విస్తృతంగా చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారాసింగ్, టీపీసీసీ రాష్ట్ర స్థాయి నేతలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల విజయభాస్కర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తెలంగాణ బ్యూరో, ఆగస్ట్ 16 (జర్నలిస్ట్ డైరీ) :** హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మాజీ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత కోట్ల విజయభాస్కర్ రెడ్డి జయంతి సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి దేశానికి, రాష్ట్రానికి అందించిన సేవలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి కోట్ల విజయభాస్కర్ రెడ్డి అందించిన సేవలు, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేసిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రజాసేవను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని వీర్లపల్లి శంకర్ అన్నారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల సంక్షేమం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల సింగిల్ విండో వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్ ముదిరాజ్, అప్పారెడ్డి గూడ మాజీ ఉపసర్పంచ్ సీతారాం, నాని తదితరులు పాల్గొన్నారు.

# ముట్ పూర్ గ్రామ కుమ్మరి మాదవి క్రిష్ణయ్య నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 16 (జర్నలిస్ట్ డైరీ):** కొందూర్గు మండలం ముట్ పూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి మాదవికృష్ణయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, మాజీ జడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ, సర్పంచులు అనుషారవీందర్ రెడ్డి, శ్వేతా శివకుమార్ రెడ్డి, మాజీ సర్పంచులు, నరసింహారెడ్డి గోపాల్ నాయక్, ఉపసర్పంచ్ హలీం భాయ్, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య గౌడ్, కొందుర్గు మండల బీఆర్ఎస్ నాయకులు మరియు ముట్ పూర్ గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు వేణు, సందీప్, శ్రీకాంత్ గౌడ్, గొల్ల యాదయ్య, డీలర్ రాంచేంద్రారెడ్డి, వార్డు సభ్యులు కావలి రాజు, కావలి మల్లేష్, శ్రీను శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివకుమార్ సాహితి వివాహ వేడుకలు..



**నకిరేకల్( ఆగస్టు 16) జర్నలిస్ట్ డైరీ..** ప్రముఖ సిద్ధాంతి, ప్రవచనకర్త శ్రీ వింజమూరి రామకృష్ణ శర్మ గారి శిష్యుడు నారాయణం శివకుమార్ వివాహ వేడుకలు నకిరేకల్‌లోని గీతా మందిరం లో ఆదివారం ఘనంగా జరిగాయి. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో శివకుమార్--సాహితి వివాహ వేడుక వైభవంగా నిర్వహించారు. వేద మంత్రాల ఘోషతో గీతా మందిరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రముఖ సిద్ధాంతి, ప్రవచనకర్త శ్రీ వింజమూరి రామకృష్ణ శర్మ నూతన వధూవరులు శివకుమార్, సాహితిని ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.

పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు, ఆత్మీయులు హాజరై నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు. ఈ వేడుకలో వట్టిపల్లి ప్రకాష్ శర్మ, వింజమూరి నాగేంద్ర శర్మ, భార్గవ్, వరుణ్, సూర్య, సాయి కిరణ్, సోమ సాయి, అభి తేజ, చేతన్ శ్రీ పాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప సర్పంచ్ గుండ్లపెల్లి నర్సింహా కు బీజేపీ నాయకుల నివాళి



**శాలిగౌరారం, ఆగస్టు16, (జర్నలిస్ట్ డైరీ) :** మండల పరిధిలో ని పెర్కకొండారం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి నర్సింహా అనారోగ్యం తో బాధపడుతూ శనివారం ఉదయం అకాల మరణం చెందారు.ఈ విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు ఆదివారం నర్సింహా పార్థివదేహానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు మేడిపల్లి పాండురంగం,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు వేముల ఆంజనేయులు,గ్రామశాఖ అధ్యక్షులు బీరం రాం రెడ్డి,ఎదుళ్ల భాస్కర్ రెడ్డి,దేవరకొండ ఆల్లయ్య,దేవరకొండ రవి,మేడిపల్లి సత్తయ్య,బీరం శ్రవణ్ కుమార్ రెడ్డి,నర్సింహా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## భద్రకాళి మాత కృపా కటాక్షాలు అందరిపై ఉండాలి ఎమ్మెల్యే తలసాని



**ఆగస్టు 16 సనత్ నగర్ (జర్నలిస్ట్ డైరీ) :** శ్రావణ మాస బోనాల సందర్భంగా సనత్ నగర్ లోని వాల్మీకి వ్యాయామశాలలో ఆదివారం నిర్వహించిన భద్రకాళి మాత పూజలలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భద్రకాళి మాత ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్ గౌడ్, మీర్జా ఖలీల్ బెగ్, దాడి ప్రవీణ్ రెడ్డి, ఉప్పల యాదగిరి, రాజేష్ ముదిరాజ్, జమీర్ బెగ్, ఆర్.బి మహేష్, శంకు, కొత్తపల్లి రాము గౌడ్, వసీం, ఇబ్రహీం, వ్యాయామశాల నిర్వాహకులు రవి బైడ్లాన్ తదితరులు పాల్గొన్నారు,

## సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న...

**- బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్..**



**బషీర్ బాగ్, ఆగస్టు 16 (జర్నలిస్ట్ డైరీ) :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అడ్వకేట్ యోగేష్ యాదవ్ నూతన గృహంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గంగరాజు ప్రసాద్ యాదవ్, అడ్వకేట్ రవికుమార్ యాదవ్, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు



**చెన్నారావుపేట, ఆగస్టు 16: వరంగల్ జిల్లా (జర్నలిస్ట్ డైరీ) :** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.లి

ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్య పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు.

# సంగారెడ్డిలో జరిగిన ముఖ్యమంత్రి సభతో జిల్లా ప్రజలకు జరిగిన మెలేమేటి

**- ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..**

**జహీరాబాద్ (జర్నలిస్ట్ డైరీ) :ఆగస్టు 16.** రాష్ట్ర ముఖ్యమంత్రి అది దేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజు జిల్లాకు వచ్చి సభలో దేశ స్వాతతంత్ర్యం కొరకు పోరాడి ప్రాణాలర్పించిన మహానీయుల త్యాగాలను స్మరించుకోకుండా,కేవలం బిఆర్ఎస్ పార్టీపైన,మాజీ మంత్రి హరీష్ రావు గారిపైన నిందలు వేయడం విమర్శించడం వర్షాలు పడకూడదని,కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవాలని క్షుద్రపూజలు చేశారని నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం,ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను క్షుద్రపూజలు కాదు,ప్రజలు ఓట్లతో ఎన్నుకొంటారు,ప్రజల తీర్పుతోనే ప్రభుత్వాలు ఏర్పడుతాయి,క్షుద్రపూజల వల్ల ప్రభుత్వాలు వస్తాయనే విదంగా మాట్లాడటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే, ముఖ్యమంత్రి స్థాయికి తగినది కాదు,క్షుద్రపూజల వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లు,మీరు ముఖ్యమంత్రి అయినట్లు ప్రజలకు అనుమానం కలుగుతున్నది, ముఖ్యమంత్రి జిల్లాకు వస్తున్నాడు జిల్లాకు మేలు జరుగుతుంది అని ప్రజలు భావించారు కానీ పచ్చి అబద్దాలు చెప్పి





ప్రజలను మోసం చేయడానికే ప్రయత్నించడం కాంగ్రెస్ పార్టీ సాంస్కృతికి నిదర్శనం,జిల్లాలోని రోడ్ల గురించి,తాగునీటి గురించి,పెండింగ్ ప్రాజెక్టుల గురించి అభివృద్ధి గురించి నిధుల మంజూరు ప్రకటిస్తే ప్రజలకు మేలు జరిగేది ప్రజలు సంతోషించేవారు,సింగూర్ ప్రాజెక్టులోని నీటిని పూర్తిగా దిగువకు వదిలిపెట్టడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయాయి ఇలాంటి సమయంలో రైతుల సమస్యలు,సాగునీటి పరిస్థితి ,సింగూర్ ప్రాజెక్టు భవిష్యత్తు,భూగర్భ జలాల పరిస్థితిపై మాట్లాడకుండా రాజకీయ ఆరోపణలు చేయడం చూస్తే ప్రజలు రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉన్నదో అర్థం అవుతున్నది,

ముఖ్యమంత్రి గతంలో జహీరాబాద్ వచ్చినప్పుడు నిమ్జ్ లో భూములు కోల్పోయిన రైతులకు పట్టణంలో 5,000 ప్లాట్లు ఇస్తామని చెప్పారు బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెప్పడం జరిగింది అది నేటికి నెరవేరలేదు,జహీరాబాద్నారాయణఖేడ్ ప్రాంతంలోని రైతులకొరకు సంఘమేశ్వర,బసవేశ్వర ప్రాజెక్ట్ 3లక్షల ఎకరాలకు నిరందించే ప్రాజెక్ట్ బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేస్తే దాన్ని నేటి వరకు మొదలు పెట్టలేదు,మన ప్రాంతానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు మంజూరు ఇవ్వలేదు,జహీరాబాద్,సంగారెడ్డి అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలని అన్నారు, మహాలక్ష్మి పథకం మహిళలకు ప్రతి నెల రూ 2500 ఇస్తామని చెప్పి నేటికి 32 నెలలు గడుస్తున్నా ఒక్కరికి ఇవ్వలేదు ఈవిధంగా ప్రతి మహిళకు ముఖ్యమంత్రి 80వేల రూపాయలు బాకీ పడ్డాడు,

గత రెండున్నరేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా 30 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారు,రైతులకు రైతుబంధు నిధులు ఇవ్వకుండా రైతులను ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి పవిత్రమైన రోజు 15 ఆగష్టున ఇవిదంగా పచ్చి అబద్దాలు చిల్లర మాట్లాడిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారని అన్నారు ఇలాంటి చిల్లర మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరు ప్రజలు మీకు బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్,శివకుమార్, యస్.గోపాల్,సి.యం.విష్ణువర్ధన్ రెడ్డి,సంఘమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ఇషా గ్రామోత్సవం లక్ష్యం..

**బషీర్ బాగ్, ఆగస్టు 16 (జర్నలిస్ట్ డైరీ) :** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభను వెలికితీసి, క్రీడాకారులను ప్రోత్సహించడమే ఇషా గ్రామోత్సవం లక్ష్యమని ఇషా ఫౌండేషన్ ప్రతినిధి స్వామి అంబార వెల్లడించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

తెలంగాణ కోఆర్డినేటర్ జలజ, క్రీడాకారులు ఉమ, జయలక్ష్మిలతో కలసి ఆయన మాట్లాడుతూ ఇషా గ్రామోత్సవం--2026 తెలంగాణ ఎడిషన్‌లో 9,630 మంది గ్రామీణ క్రీడాకారులు పాల్గొన్నారని చెప్పారు. రాష్ట్రంలోని 15 జిల్లాల్లో 25 ప్రాంతాల్లో నిర్వహించిన పోటీల్లో 843 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. ఇందులో పురుషుల వాలీబాల్‌లో 600, మహిళల త్రోబాల్‌లో 243 జట్లు పోటీపడ్డాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫైనల్‌ను హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో





నిర్వహించినట్లు స్వామి అంబార తెలిపారు. క్లస్టర్ స్థాయిలో విజయం సాధించిన 28 జట్లు వాలీబాల్, త్రోబాల్‌లో తలపడ్డాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుండి నాలుగు జట్లు సెప్టెంబర్ 4 నుంచి 6 వరకు కోయంబత్తూరులో జరిగే గ్రాండ్ ఫినాలేలో పాల్గొననున్నట్లు వివరించారు. ఖమ్మం జిల్లాకు చెందిన 84 ఏళ్ల నరసమ్మ, 83 ఏళ్ల కోటమ్మ ఈ ఏడాది గ్రామోత్సవంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం వంటి మారుమూల ప్రాంతాల్లోనూ పోటీలు నిర్వహిస్తూ గ్రామీణ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నామని చెప్పారు.

ఇషా గ్రామోత్సవానికి 'ఫిట్ ఇండియా' గుర్తింపుతో పాటు 'నేషనల్ స్పోర్ట్స్ ప్రమోషన్ ఆర్గనైజేషన్'గా గుర్తింపు లభించిందని తెలిపారు. క్రీడలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లినందుకు 2018లో రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కారం అందుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఫైనల్‌లో విజేతలకు రూ.15 వేలు, రన్నరప్‌కు రూ.10 వేలు, మూడో స్థానానికి రూ.6 వేలు, నాలుగో స్థానానికి రూ.4 వేల చొప్పున నగదు బహుమతులు అందజేస్తామని , అలాగే గ్రాండ్ ఫినాలేలో సుమారు కోటి రూపాయల నగదు పురస్కారాలను అందించనున్నట్లు స్వామి అంబార తెలిపారు.

# పరకాల అభివృద్ధికి రూ.424 కోట్లతో పనులకు శ్రీకారం

**-వంద పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభోత్సవాల్లో సీఎం రేవంత్‌రెడ్డి**

**-సెప్టెంబరు అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు సవాల్**

**పరకాల, ఆగస్టు 16 (జర్నలిస్ట్ డైరీ) :** పరకాల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రూ.424 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వంద పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు మహిళా అభ్యున్నతి, ఆధునిక సాంకేతికత, రహదారుల అభివృద్ధికి సంబంధించిన పనులకు శ్రీకారం చుట్టారు. ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామంలో రూ.10 కోట్లతో, పరకాల దేవస్థానం అభివృద్ధికి రూ.5 కోట్లతో ప్రత్యేకంగా నిధులు కేటాయించి పనులు చేపడతామని సీఎం తెలిపారు.

**కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు సవాల్**

ఈ సందర్భంగా పరకాలలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేత కేసీఆర్, బీఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు. వచ్చే సెప్టెంబరులో జరిగే శాసనసభ సమావేశాలకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రావాలని సవాల్ విసిరారు. "అయ్యా.. కొడుకు.. అల్లుడు రండి.. అసెంబ్లీలో చర్చించుకుందాం"



అంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ అభివృద్ధి, రైతులు, పేదలు, మహిళల సంక్షేమంపై గత ప్రభుత్వ పాలనకు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న తేడాను అసెంబ్లీ వేదికగా చర్చిద్దామని అన్నారు.

**పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని సీఎం తెలిపారు. ఇప్పటివరకు ఎనిమిది లక్షల ఇళ్లను మంజూరు చేయగా, రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లో రూ.90 వేల కోట్లు జమ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రజలపై విద్యుత్ భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**రైతు రాజ్యమే కాంగ్రెస్ లక్ష్యం**

గతంలో వరి పంట సాగుపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను సీఎం ప్రస్తావించారు. ప్రస్తుతం తెలంగాణ రైతులు పెద్ద ఎత్తున వరి పంట సాగు చేసే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకొచ్చామని అన్నారు. రైతులకు అండగా నిలిచి రైతు రాజ్యాన్ని నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**మహిళల అభ్యున్నతికి ప్రాధాన్యం**

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పంపిణీపై విమర్శలు చేసిన సీఎం.. కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన చీరలను అందిస్తూ మహిళల్లో ఆనందాన్ని నింపుతోందని పేర్కొన్నారు.

**పరకాలకు మరిన్ని నిధులు**

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితో కలిసి నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. పరకాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.సీఎం పర్యటన, బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

